www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 214 | శనివారం | 28- 12 - 2024 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 8 | వెల : 4

## రాజకీయాలకు గుడ్‌బై చెప్పిన ఇంతియాజ్



2

## కొత్త సీఎస్‌పై ఉత్కంఠ




2

చీఫ్ సెక్రటరీ ఈ నెల 31కు పదవీ విరమణ


## 15 నిమిషాల ముందే గేట్లు క్లోజ్..!



తొలిఅడుగు, హైదరాబాద్ : ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్) కు సంబంధించిన హాల్ టికెట్లను టీజీ టెట్ కన్వీనర్ శుక్రవారం సాయంత్రం విడుదల చేశారు. టెట్ రాతపరీక్షలను కంప్యూటర్ బేస్డ్ విధానంలో నిర్వహించనున్నారు. జనవరి 2వ తేదీ నుంచి 20వ తేదీ వరకు పది రోజుల పాటు 20 సెషన్లలో పరీక్షలను నిర్వహించనున్నారు. ప్రతి రోజు రెండు సెషన్లు అంటే సెషన్ %-% 1 ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు, సెషన్ -2 మధ్యాహ్నం 2 గంటల నుంచి 4.30 గంటల వరకు నిర్వహించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. పేపర్-1 పరీక్షలను జనవరి 8, 9, 10, 18 తేదీల్లో నిర్వహించనున్నారు. పేపర్ -2 పరీక్షలను జనవరి 2, 5, 11, 12, 19, 20వ తేదీల్లో

2

## శ్రద్ధాంజలి ఘటించేందుకు సీడబ్ల్యూసీ సమావేశం



తొలిఅడుగు, న్యూఢిల్లీ : మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు శ్రద్ధాంజలి ఘటించేందుకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశమైంది. కాంగ్రెస్ పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్మన్ సోనియాగాంధీ, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ తోపాటు ఇతర కాంగ్రెస్ ముఖ్య నేతలు ఈ సమావేశానికి హాజరయ్యారు. మన్మోహన్ సింగ్ మృతికి సీడబ్ల్యూసీ తీవ్ర విచారం వ్యక్తం చేసింది. సీడబ్ల్యూసీ నేతలు మన్మోహన్ మృతికి సంతాపంగా రెండు నిమిషాలపాటు మౌనం పాటించారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటని పేర్కొంది.



# కేటీఆర్ ను అరెస్టు చేయొద్దు

- వాదనలు వినకుండా ఉత్తర్వులు జారీ చేయలేము
- ఇలాంటి విషయాల్లో కోర్టులకు పరిమిత అధికారాలు మాత్రమే ఉంటాయి
- గత ఉత్తర్వులను పొడిగించిన హైకోర్టు
- తదుపరి విచారణ 31కి వాయిదా

తొలిఅడుగు, హైదరాబాద్ : ఫార్ములా ఈ-కార్ రేసుకు సంబంధించి ఏసీబీ కేసులో బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఈ నెల 31 వరకు అరెస్టు చేయవద్దని హైకోర్టు పోలీసులను ఆదేశించింది. గత విచారణ సందర్భంగా జారీచేసిన ఉత్తర్వులను పొడిగించింది. కేటీఆర్‌ను అరెస్టు చేయొద్దన్న ఉత్తర్వులను ఎత్తివేయాలని ఏసీబీ చేసిన విజ్ఞప్తిని తోసిపుచ్చింది. వాదనలు వినకుండా ఉత్తర్వులను జారీ చేయలేమని తేల్చిచెప్పింది. కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ.. తదుపరి విచారణను ఈ నెల 31కి వాయిదా వేసింది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కే లక్ష్మణ్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ-కార్ రేసుపై ఈ నెల 19న ఏసీబీ నమోదు చేసిన కేసును కేటీఆర్ హైకోర్టులో సవాలు చేశారు. ఆ కేసును కొట్టేయాలని కోరుతూ కేటీఆర్ ఈ నెల 20న హైకోర్టులో లంచ్ మోషన్ రూపం లో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై శుక్రవారం జరిగిన విచారణలో కేటీఆర్ తరఫున సీనియర్ న్యాయవాది గండ్ర మోహన్‌రావు వాదిస్తూ.. రాజకీయ కుట్రతో అన్యాయంగా ఈ కేసు

2

## మరో రికార్డు దిశగా భారత్



తొలిఅడుగు డెస్క్ : భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) వరుస రాకెట్ ప్రయోగాలను చేపట్టడమే గాక ఎప్పటికప్పుడు సరికొత్త పరిజ్ఞానాన్ని ఉపయోగించి కొత్త తరహాలో రాకెట్ ప్రయోగాలతో ప్రత్యేకంగా నిలుస్తోంది. ఇటీవలే పీఎస్ఎల్వీ సీ 59 ప్రయోగం ద్వారా యూరోపియన్ స్పేస్ ఏజెన్సీకి చెందిన మూడు

2

## కమ్మేసిన మంచు



తొలిఅడుగు, న్యూఢిల్లీ : రాత్రి నుంచి రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. అటల్ టన్నెల్ నుంచి మనాలిలోని సోలాంగ్ నాలా

2

## తెలంగాణ ప్రజాప్రతినిధుల.... సిఫారసు లేఖలపై టీటీడీ కీలక నిర్ణయం

### తెలంగాణ ప్రజాప్రతినిధులకు వారానికి రెండు సార్లు అనుమతి!



తొలిఅడుగు, అమరావతి : తెలంగాణ ప్రజాప్రతినిధులకు టీటీడీ శుభవార్త చెప్పింది. తిరుమల శ్రీవారి దర్శనాల కోసం వారానికి రెండు సార్లు తెలంగాణ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీల సిఫారసు లేఖలను అనుమతించాలని నిర్ణయించింది. తిరుమల శ్రీవారి దర్శనానికి తెలంగాణకు చెందిన ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలను అనుమతించకపోవడంపై కొద్దిరోజులుగా చర్చ జరుగుతోంది. తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలను అనుమతించకపోవడాన్ని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌తో పాటు అధికార పార్టీ ఎమ్మెల్యేలు కూడా ఖండించారు. తిరుమలలో తెలంగాణ మంత్రులు ఎంపీలు, ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులను చిన్నచూపు

2

## కేజీబీవీలో 10 మంది విద్యార్థినులకు అస్వస్థత



తొలిఅడుగు, నిర్మల్ : నిర్మల్ జిల్లా నిర్మల్ మండలం అనంతపేట్ కేజీబీవీలోని పది మంది విద్యార్థినులు ఉడికీ ఉడకని అన్నంతిని శుక్రవారం అస్వస్థతకు గురయ్యారు. మధ్యాహ్నం వండిన భోజనం సరిగా ఉడకకపోవడంతో పాఠశాలలో దాదాపు పది మంది విద్యార్థులు వాంతులు చేసుకున్నారు. వారిని మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు హుటాహుటిన జిల్లా

2

## డబ్ల్యూహెచ్‌వో నుంచి వైదొలగనున్న అమెరికా



2

తొలిఅడుగు, న్యూఢిల్లీ : అధ్యక్షుడిగా అధికారం చేపట్టిన మొదటి రోజే డొనాల్డ్ ట్రంప్ సంచలన

# మరో రికార్డు దిశగా భారత్

మొదటిపేజీ తరువాయి ఉపగ్రహాలను అంతరిక్షంలోకి విజయవంతంగా ప్రవేశపెట్టింది. ప్రయోగం జరిగిన 20 రోజుల్లోనే మరో ప్రయోగానికి ఏర్పాట్లు ఇస్రో పూర్తి చేసింది. ఈనెల 5న జరిగిన యూరోపియన్ స్పేస్ ఏజెన్సీకి చెందిన ఉపగ్రహాలను ప్రవేశపెట్టడం కమర్షియల్ ప్రయోగం అయితే.. తాజాగా స్వదేశీ ప్రయోజనాల కోసం కీలకమైన మిషన్ చేపట్టేందుకు ఇస్రో సిద్ధమైంది. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో రూపకల్పన చేసిన 400 కేజీలు బరువు కలిగిన స్పెడక్స్ అనే జంట ఉపగ్రహాలను ఇస్రో శాస్త్రవేత్తలు సరికొత్త ఆర్బిట్‌లోకి పంపేందుకు శ్రీకారం చుట్టారు. తిరుపతి జిల్లా సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ షార్ నుండి ఈనెల 30న రాత్రి 9:48 నిమిషాలకు %ూూూ.. జ%60 రాకెట్ ప్రయోగం ద్వారా అనే ఉపగ్రహాన్ని నింగిలోకి పంపేందుకు శాస్త్రవేత్తలు షార్‌లోని మొదట లాంచ్ ప్యాడ్ వద్ద యుద్ధ ప్రాతిపదికన రాకెట్ అనుసంధాన పనులను పూర్తి చేస్తున్నారు. పీఎస్ఎల్వీ సీ 60 రాకెట్ ద్వారా ఈ మిషన్ చేపడుతోంది ఇస్రో.. అనే జంట ఉపగ్రహాలను ఇప్పటి వరకు ప్రవేశపెట్టిన కక్ష్యలో కాకుండా సరికొత్త ఆర్బిట్ లోకి ఈ సాటిలైట్‌ను ప్రవేశపెట్టనున్నారు శాస్త్రవేత్తలు.. ఈ ఉపగ్రహం ద్వారా సరికొత్త విలువైన సమాచారంతోపాటు భవిష్యత్తులో జరిగే స్పేస్ స్టేషన్ నిర్మాణంలో పరిశోధనలు చేపట్టడం అలాగే డాకింగ్ టెక్నాలజీని అందుబాటులోకి తీసుకురావడంలో కీలకంగా దోహదపడుతుంది. స్పేస్ షటిల్ నుంచి డాకింగ్(అనుసంధానం) అన్ డాకింగ్ పరీక్షలు చేపట్టనున్నారు. అందుకోసమే 200 కిలోల బరువున్న జంట ఉపగ్రహాలతో లింక్.. అన్ లింక్ పరీక్షలు చేపట్టనున్నారు. ఈ డాకింగ్ అన్ డాకింగ్ సిస్టం ఎలా ఉంటుంది అంటే.. హాలీవుడ్ స్పేస్ రిలేటెడ్ సినిమాల్లో అంతరిక్షంలో ఉండే స్పేస్ సెంటర్‌కు వెళ్లే స్పేస్ షటిల్ దగ్గరకు వెళ్లాక వలయాకారంలో ఉండే డోర్ తెరుచుకుంటుంది ఆ రెండు డోర్లు ఓపెన్ అయ్యాక స్పేస్ సెంటర్ తో విమాగాములు వెళ్ళిన వాహన నౌక లింక్ అవుతుంది. ఆ లింక్ అయ్యే టెక్నాలజీని ప్రస్తుతం భారత్ సొంతంగా రూపొందించింది. భవిష్యత్తులో భారత్ అంతరిక్షంలో స్పేస్ సెంటర్ ఏర్పాటు చేయడం కోసం, భారత్ తొలి మ్యాన్ మిషన్ గగన్ యాన్ కోసం కూడా ఈ టెక్నాలజీ ఉపయోగపడుతుంది. అలాగే అంతరిక్షంలో ఉన్న ఉపగ్రహాల స్థితిగతులను తెలుసుకునే సరికొత్త టెక్నాలజీ కోసం ఈ ప్రయోగం దోహదపడుతుంది. ఈ ప్రయోగంతో 99 రాకెట్ ప్రయోగాలు పూర్తి చేసిన ఘనత ఇస్రోకు దక్కుతుంది.

# కమ్మేసిన మంచు

మొదటిపేజీ తరువాయి వరకు లేహ్ మనాలి జాతీయ రహదారిపై మంచు భారీగా కురిసింది. దీంతో వాహనాలు జారిపోయి సొరంగం దగ్గర అనేక వాహనాలను ఆపవలసి వచ్చింది. సొరంగ మార్గం నుంచి మనాలి వైపు సోలాంగ్ నాలా వరకు చాలా చోట్ల వాహనాలు జారిపోయాయి. రంగంలోకి దిగిన పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. అతి కష్టం మీద వాహనాలను దారి మళ్లించారు. ఇప్పటివరకు 700 మంది పర్యాటకులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ప్రస్తుతం అటల్ టన్నెల్ మార్గంలో వాహనాల రాకపోకలు నెమ్మదిగా సాగుతున్నాయి. అటు రాజధాని సిమ్లాలోనూ మంచు కురుస్తోంది. హిమపాతం కారణంగా రాష్ట్రంలోని పలు రోడ్లను అధికారులు తాత్కాలికంగా మూసివేశారు. క్రిస్మస్, నూతన సంవత్సరం నేపథ్యంలో ఏటా డిసెంబరు చివరి వారంలో మనాలికి పర్యాటకుల రద్దీ విపరీతంగా ఉంటుంది. గత కొన్ని రోజులుగా మంచు కురుస్తుండటంతో మనాలి కి పర్యటకులు పోటెత్తారు. అయితే, నిన్న సాయంత్రం నుంచి వాతావరణం అనుకూలించలేదు. మంచు దట్టంగా కురుస్తుండటంతో ఎదురుగా ఉన్న వాహనాలు కన్పించని పరిస్థితి నెలకొంది. దీంతో వాహనాలు ముందుకుకదల్లేక భారీగా ట్రాఫిక్ జామ్ నెలకొంది. గత కొద్ది రోజులుగా వేల సంఖ్యలో వాహనాలు ఈ ప్రాంతానికి వచ్చాయని అధికారులు తెలిపారు. దీనికి సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి.

# డబ్ల్యూహెచ్‌వో నుంచి వైదొలగనున్న అమెరికా

మొదటిపేజీ తరువాయి నిర్ణయం తీసుకోబోతున్నారట! ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్‌వో) నుంచి అమెరికా తప్పుకునేలా కీలక నిర్ణయం వెలువడుతుందని తెలుస్తున్నది. 'నాకు కచ్చితమైన సమాచారముంది. ఆయన అధికారం చేపట్టిన మొదటి రోజు లేదా పాలన ప్రారంభమైన వెంటనే ఈ నిర్ణయం ఉంటుంది' అని జార్జ్‌టౌన్ వర్సిటీకి చెందిన ఆరోగ్య నిపుణుడు లారెన్స్ గోస్టిన్ అన్నట్లు అమెరికా మీడియా కథనాలు చెబుతున్నాయి. డబ్ల్యూహెచ్‌వోపై మొదట్నుంచీ ట్రంప్ తీవ్ర విమర్శలు చేస్తున్నారు. చైనా జేబు సంస్థగా మారిందని, కొవిడ్–19 సంక్షోభానికి చైనాను దోషిగా నిలబెట్టడంలో డబ్ల్యూహెచ్‌వో విఫలమైందని ట్రంప్ ఆరోపించారు. రెండోసారి అధికారం చేపట్టగానే డబ్ల్యూహెచ్‌వో నుంచి 'అమెరికా ఉపసంహరణ' ఖాయమన్న వార్తలు వెలువడ్డాయి. డబ్ల్యూహెచ్‌వో విమర్శకులను అమెరికా ప్రజారోగ్యంలోని కీలక స్థానాల్ని ట్రంప్ భర్తీ చేయటం గమనార్హం. ట్రంప్ నిర్ణయంతో డబ్ల్యూహెచ్‌వో కార్యకలాపాలు ప్రభావితమవుతాయి.

# 15 నిమిషాల ముందే గేట్లు క్లోజ్..!

నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.

– అభ్యర్థులు పాటించాల్సిన నిబంధనలు ఇవే..

–ఉదయం సెషన్‌కు హాజరయ్యే అభ్యర్థులను ఉదయం 7.30 నుంచి పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించనున్నారు. మధ్యాహ్నం సెషన్‌కు హాజరయ్యే వారిని మ. 12.30 గంటల నుంచి అనుమతించనున్నారు.

–ఇక పరీక్ష ప్రారంభానికి 15 నిమిషాల ముందే పరీక్షా కేంద్రం గేట్లను క్లోజ్ చేయనున్నారు. అంటే ఉదయం సెషన్‌లో ఉ. 8.45కు, మధ్యాహ్నం సెషన్‌లో 1.45 గంటలకు గేట్లను మూసివేయనున్నారు.

–అభ్యర్థులు తప్పనిసరిగా హాల్ టికెట్‌తో పాటు బ్లాక్ లేదా బ్లూ బాల్ పాయింట్ పెన్, గుర్తింపు కార్డు(ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, పాస్ పోర్ట్, పాన్ కార్డు, ఓటర్ ఐడీ) తీసుకెళ్లాలి. –స్మార్ట్ వాచీలతో పాటు ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదు.

# కేటీఆర్‌ను అరెస్టు చేయొద్దు

మొదటిపేజీ తరువాయి నమోదు చేశారని పేర్కొన్నారు. ఈ కేసులో కేటీఆర్‌ను అరెస్టు చేయొద్దంటూ గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను పొడిగించాలని కోరారు.
  అనంతరం కేటీఆర్ పిటిషన్‌పై ఏసీబీ తరఫున డీఎస్పీ మాజీద్ అలీఖాన్ కౌంటర్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన ఎఫ్ఐఆర్‌లోని పలు అంశాలను పునఃప్రస్తావించారు. ప్రస్తుతం ఈ కేసు దర్యాప్తు ప్రాథమిక దశలో ఉన్నదని, ఇలాంటి తరుణంలో కోర్టు జోక్యం చేసుకొని నిందితులకు ఊరట కలిగేలా ఉత్తర్వులివ్వడం సరికాదని తెలిపారు. ఇలాంటి విషయాల్లో కోర్టులకు పరిమిత అధికారాలు మాత్రమే ఉంటాయని పేర్కొంటూ.. గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులను ఉటంకించారు. ఈ వాదన అనంతరం ఏసీబీ విజ్ఞప్తిని తోసిపుచ్చిన హైకోర్టు.. కేటీఆర్‌ను అరెస్టు చేయొద్దన్న మధ్యంతర ఉత్తర్వులను పొడిగించింది.

# తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలపై టీటీడీ కీలక నిర్ణయం

మొదటిపేజీ తరువాయి చూస్తున్నారని ఆరోపించారు. ఈ క్రమంలోనే తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫారసు లేఖల అంశాన్ని టీటీడీ పునఃపరిశీలించింది. సాటి తెలుగు రాష్ట్రంపై ఇలాంటి నిర్ణయం సరికాదని భావించింది. తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలను అనుమతించాలని టీటీడీ బోర్డులోని మెజారిటీ సభ్యులు కూడా కోరారు. దీంతో వారానికి రెండుసార్లు తెలంగాణ రాష్ట్రానికి చెందిన ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలను అనుమతించాలని టీటీడీ బోర్డు నిర్ణయం తీసుకుంది.

# కేజీబీవీలో 10 మంది విద్యార్థినులకు అస్వస్థత

కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన దవాఖానకు తరలించి ప్రాథమిక చికిత్స చేయించారు. అందులో ఐదుగురి పరిస్థితి మెరుగుపడడంతో పాఠశాలకు పంపించారు. మరో ఐదుగురిని డాక్టర్ల పర్యవేక్షణలో ఉంచారు. మిగతా విద్యార్థుల పరిస్థితి అదుపులోనే ఉండడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఇదే విషయం పట్ల ఎంఈఓను వివరణ కోరగా భోజనం తయారు చేసే నిర్వాహకులు కొత్తగా విధుల్లో చేరినట్టు చెప్పారు. అన్నం వండడంలో సరైన అవగాహన లేక కొంతమేర ఉడకలేదని, దానిని తిన్న విద్యార్థులు వాంతులు చేసుకున్నట్టు పేర్కొన్నారు.

# ఏపీలో కొత్త సీఎస్‌పై ఉత్కంఠ

తొలిఅడుగు, అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ తదుపరి ప్రధాన కార్యదర్శి (సీఎస్) ఎంపికపై ఉత్కంఠ కొనసాగుతోంది. ప్రస్తుత చీఫ్ సెక్రటరీ నీరబ్ కుమార్ ప్రసాద్ ఈ నెల 31కు పదవీ విరమణ చేయబోతున్నారు. ఇప్పటికే ఆయనకు ఆరు నెలల పాటు పదవీకాలాన్ని పొడిగించడం తో ఇకపై పొడిగించడం వీలు కాకపోవచ్చు. దీంతో తదుపరి సీఎస్ ఎంపిక, రేస్‌లో ఉన్నవారి పేర్లు, వారి బలాబలాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందామా.. ప్రస్తుత సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ – 1987 బ్యాచ్ కు చెందిన అధికారి. ఈ నెల చివర్లో పదవీ విరమణ చేయనుండగా, మరో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి 1992 బ్యాచ్ కు చెందిన బి. రాజశేఖర్ కూడా డిసెంబర్ 31 నే రిటైర్ కానున్నారు. ఈ నేపథ్యంలో, సీఎస్ పదవికి కొత్త వ్యక్తిని నియమించాల్సి ఉంది. అయితే ఈ నియామకం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు రాజకీయంగా కీలకంగా మారనుంది. సీనియార్టీ ప్రకారం రేసులో ఉన్నవారు.. ప్రస్తుతం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి హోదాలో ఉన్న 10 మంది ఐఏఎస్ అధికారులు రేసులో ఉన్నారు. వీరిలో 1988 బ్యాచ్‌కు చెందిన యెర్ర శ్రీలక్ష్మి సీనియారిటీ జాబితాలో అగ్రస్థానంలో ఉన్నారు. కానీ ఆమెకు సీఎస్ పదవిలో అవకాశం దక్కే అవకాశాలు లేవని వర్గాలు స్పష్టం చేస్తున్నాయి.

# రాజకీయాలకు గుడ్‌బై చెప్పిన ఇంతియాజ్



తొలిఅడుగు, అమరావతి : వైసీపీ అధినేత వైఎస్ జగన్‌కు మరో షాక్ తగిలింది. ఏంఎడీ ఇంతియాజ్ రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లుగా ప్రకటించారు. వ్యక్తిగత కారణాలతోనే తాను రాజకీయాలకు దూరంగా ఉండాలని అనుకుంటున్నట్లుగా తెలిపారు. పేదలకు సేవ చేయాలనే ఉద్దేశంతో ఐఏఎస్‌గా స్వచ్ఛంద విరమణ(వీఆర్ఎస్) తీసుకుని రాజకీయాల్లోకి వచ్చానని ఇంతియాజ్ తెలిపారు. కర్నూలు నియోజకవర్గం నుంచి వైసీపీ తరఫున ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయానని పేర్కొన్నారు. దీంతో తన బంధువులు, శ్రేయోభిలాషులతో చర్చించి రాజకీయాలకు దూరంగా ఉండాలని నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. అయితే రాజకీయాలకు మాత్రమే దూరంగా ఉంటానని.. ప్రజా సేవకు కాదని స్పష్టం చేశారు. ఒక రిటైర్డ్ ఐఏఎస్ అధికారిగా, సామాజిక స్పృహ కలిగిన వ్యక్తిగా మెరుగైన సమాజం కోసం తన వంతు కృషి చేసేందుకు సిద్ధంగా ఉన్నానని ఇంతియాజ్ తెలిపారు. సమాజిక అసమానతలు రూపుమాపేందుకు, పర్యావరణ కాలుష్యం తగ్గించే దిశగా పనిచేసే స్వచ్ఛంద సంస్థలు, వ్యక్తులతో కలిసి పనిచేయాలని నిర్ణయించుకున్నానని చెప్పారు.

హైదరాబాద్

తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

## చేనేత ఐక్యత వేదిక మండల ప్రధాన కార్యదర్శి గా కూరపాటి నరేష్ ఎన్నిక



సిద్దిపేట జిల్లా, చిన్నకోడూర్ , డిసెంబర్ 27 : మండల పరిధి రామునిపట్ల గ్రామానికి చెందిన తెలంగాణ చేనేత ఐక్యత వేదిక సంఘం మండల ప్రధాన కార్యదర్శిగా కూరపాటి నరేష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చేనేత ఐక్యత ప్రధాన కార్యదర్శిగా నియకమయ్యారు. చేనేత ఐక్యత వేదిక రాష్ట్ర వీర మోహన్ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు ముదిగొండ శ్రీనివాస్ ఉత్తర్వులు జారీ చేశారు. జాతి నైపుణ్యం కోసం చేనేత పరిశ్రమ పరిరక్షణ కోసం తన వంతు కృషి చేస్తామన్నారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ఐక్యత వేదిక నాయకులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తామన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు

తొలి అడుగు, సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 27 : ప్రముఖ ఆర్థిక వేత్త,మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పట్ల దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణంతో దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందని అన్నారు. ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడే దేశంలో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భౌతికంగా దూరమైనా మన్మోహన్ సింగ్ తీసుకువచ్చిన సంస్కరణలు చట్టాల రూపంలో భారతదేశ అభివృద్ధిలో సజీవంగా ఉంటారన్నారు. నాటి ప్రధాని పీవీ నరసింహారావు నేతృత్వంలో ఆర్థిక మంత్రిగా గొప్ప ప్రణాళికలను రచించి, వాటిని అమలుచేసి ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సాధించారని కొనియాడారు.2004 నుండి 2014 వరకు భారత ప్రధానమంత్రిగా ప్రపంచ వేదిక పై భారతదేశాన్ని ఒక మహెూన్నత శక్తిగా నిలబెట్టారని. యూపీఏ ప్రభుత్వానికి నాయకత్వం వహించి పదేళ్లపాటు ప్రధానమంత్రిగా వారు దేశంలో అనేక వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు.ప్రధానమంత్రిగా తెలంగాణను ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేసి తెలంగాణ ప్రజల కలను సాకారం చేశారన్నారు.కేవలం భారతదేశమే కాదు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను అర్థం చేసుకున్న గొప్ప మేధావి మన్మోహన్ సింగ్ అన్నారు.

అయన పాటించిన శాంతియుత విధానాలు, ప్రగతిశీల దృక్పథం భారతదేశానికే కాదు, ప్రపంచం మొత్తానికి మేలుచేస్తున్నాయన్నారు. ఒక రాజనీతిజ్ఞుడు,పండితుడు,మౌన ముని, మేధావి,ఆర్థికవేత్త,దూరదృష్టి గల నాయకుడు, దేశం గర్వించదగ్గ ఒక గొప్ప వారసుడు డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పూడ్చలేనిదని అన్నారు. మన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.



- చెరుకు శ్రీనివాస్ రెడ్డి

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

తొలి అడుగు, సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 27 : వ్యాస మహర్షి యోగ సొసైటీ ఆధ్వర్యంలో నేషనల్ మెడలిస్ట్ తోట సతీష్ మరియు తోట సంధ్య గురువుల సంకల్పంతోనే సంపూర్ణ ఆరోగ్యం సొంతం చేసుకోవాలనే సంకల్పం సమస్యలను అధిగమించాలనే సంకల్పంతోనే జాతీయస్థాయి పోటీల వైపు అడుగులు వేసేలా చేసింది అని సిద్దిపేట కు చెందిన పల్లె సురేష్ యాదవ్ 8 నెలల నుంచి యోగ సాధన చేస్తున్న అన్నారు. యోగ పట్ల యువతకు ముందు చూపుతో ఆదర్శంగా నిలుస్తున్న పల్లె సురేష్ యాదవ్ ఢిల్లీ బొంబాయి వెళ్లి రాందేవ్ బాబా ఘనంగా సత్కారం అందుకున్నాడు. ప్రతి ఒక్కరు యోగ ఆసనాలతో మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకుందామని పల్లె సురేష్ తెలిపారు.




## భారతదేశ మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పట్ల సంతాపం వ్యక్తం చేసిన వెల్జాల్ గ్రామ ప్రజలు .

తొలిఅడుగు, కల్వకుర్తి, డిసెంబర్ 27 : తలకొండపల్లి మండల కేంద్రం వెల్జాల్ గ్రామంలో మాజీ ప్రధాని అనేక సెవాలందించిన అనేక పదవులలో సేవలు చేసి దేశానికి వనే తెచ్చిన మహనీయుడు డా. మన్మోహన్ సింగ్ మరనించడం బాధాకరం గొప్ప ఆర్థికవేత్త అయిన మన్మోహన్ సింగ్ 2004 నుండి 2014 వరకు భారతదేశ ప్రధానమంత్రిగా, మన్మోహన్ సింగ్ భారతదేశ ప్రగతికి తోడ్పడ్డారు. పేదల ప్రజల కోసం వందరోజుల పని దినాలు లాంటి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశారు.వారి మరణం దేశానికి తీరని లోటు.డాక్టర్ మన్మోహన్ సింగ్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్ధిస్తూ వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి డిసిసి ఉపాధ్యక్షుడు ఏ భగవాన్ రెడ్డి మాజీ ఎంపీటీసీ అంబాజీ, మాజీ ఉప సర్పంచ్ అజీజ్ మండల్ కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఆరిఫ్ సీనియర్ నాయకులు ఏ వెంకటరెడ్డి, బి నర్సింలు, టి.కృష్ణయ్య గౌడ్,టి. భాస్కర్ రెడ్డి,సి.వెంకటరమణారెడ్డి,ఎండి యూసుఫ్, వి. రాజు యువ నాయకులు చింతకాయల లక్ష్మణ్ , పులిజాల విష్ణు, కే మహేష్, తుపాకుల పవన్ , కే చెన్నయ్య, ఎస్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.



## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సహకారంతో మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం :

- బి ఆర్ ఎస్వీ కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్

తొలిఅడుగు, కల్వకుర్తి, డిసెంబర్ 27 : కల్వకుర్తి మండలం లోని పంజుగుల గ్రామానికి చెందిన మాధగౌని రాములమ్మ %ఖ/శీ% ముత్తయ్య అనారోగ్యంతో మరణించడం జరిగింది.మృతురాలి గురించి దారమోని గణేష్ ద్వారా తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మరియు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ సహకారంతో రాములమ్మ కుటుంబానికి 50కేజీ ల బియ్యం మరియు ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఉప్పల వెంకటేష్ మృతురాలి కుటుంబానికి అన్ని రకాలుగా అండగా ఉంటామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప్పల వెంకటేష్ సైన్యం బిఆర్ఎస్వీ కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్, గ్రామ పెద్దలు ఇప్ప సాయిబాబు, శ్రీను, వెంకటయ్య, మహేష్, సురేష్, ఆంజనేయులు, సాయిలు తదితరులు పాల్గొన్నారు.




# మాజీ ప్రధానికి ఘన నివాళులర్పించిన పట్టభద్రుల స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి ఏటి ఆంజనేయులు

తొలి అడుగు, సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 27 : నంగునూరు మండలం పాలమాకుల గ్రామంలో బస్టాండ్ దగ్గర డాక్టర్ మన్మోహన్ సింగ్ గారి చిత్రపటానికి అదిలాబాద్ నిజామాబాద్ కరీంనగర్ మెదక్ పట్టబద్రుల స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి ఏటి ఆంజనేయులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పట్టభద్రుల స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి ఏటి ఆంజనేయులు మాట్లాడుతూ డాక్టర్ మన్మోహన్ సింగ్ భారత దేశంలో అత్యంత గౌరవనీయులైన ఆర్థిక శాస్త్రజ్ఞులు భారతదేశ మొట్టమొదటి సిక్కు ప్రధానమంత్రి దేశ ఆర్థిక వ్యవస్థకు బలమైన మార్పులు తెచ్చినటువంటి వ్యక్తి అని విద్య ప్రతిభాతో ప్రారంభమైన ఆయన ప్రయాణం చారిత్రాత్మక ఆర్థిక సంస్కరణల ద్వారా భారత దేశ ఆర్థిక పురోగతికించింది. డాక్టర్ మన్మోహన్ సింగ్ భారత ఆర్థికవేత్త మరియు రాజకీయవేత్త అయిన 1932 సెప్టెంబర్ 26న పశ్చిమ పంజాబ్లోని గాహు అనే ప్రదేశంలో జన్మించారు ఇది ప్రస్తుతం పాకిస్తాన్ లో ఉంది 194 నుండి 1914 వరకు భారత ప్రధాన మంత్రిగా వ్యవహరించారు. భారత ఆర్థిక వ్యవస్థలో ఆయన తెచ్చిన విప్లవాత్మక మార్పులు ఆయనను ప్రత్యేక స్థానంలో నిలపాయి మన్మోహన్ సింగ్ తన విద్యను పంజాబ్ యూనివర్సిటీలో ప్రారంభించి 1952లో బిఏ 1954 లో డిగ్రీలు ఆర్థిక శాస్త్రంలో పొందారు తర్వాత 1957లో కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ నుండి ఫస్ట్ క్లాస్ అన్నర్స్ డిగ్రీలు పొందారు. 1962లో కాలేజ్ అక్బర్ నుండి డిబేల్ పూర్తి చేశారు. పంజాబ్ యూనివర్సిటీ ఢిల్లీ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్



మరియు యునైటెడ్ నేషన్స్ 2 అండ్ డెవలప్మెంట్ వంటి సంస్థలలో ఆయన అధ్యాపకుడిగా సేవలందించాడు 71 లో వాణిజ్య మంత్రిత్వ శాఖలో ఆర్థిక సలహాదారుడిగా ఆయన రాజకీయ ప్రయాణం ప్రారంభమైంది. ఆ తర్వాత ముఖ్యమైన పదవులు ఆయన చీఫ్ ఎకనామిక్ అడ్వైజర్ ఆర్థిక మంత్రిత్వ శాఖ కార్యదర్శిగా ఎదిగారు 1991 నుండి 1996 వరకు ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు ఆయన ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలు భారత ఆర్థిక వ్యవస్థను గణనీయంగా అభివృద్ధి చేశాయి. 2004లో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో విజయం సాధించగా సోనియా గాంధీ ఆయనను ఈ దేశ ప్రధానిగా ఎన్నుకోవడం జరిగిందని అంతటి గొప్ప వ్యక్తి మన మధ్య లేకపోవడం బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో రంగు అశోక్ గౌడ్ ఆసర్ల ప్రశాంత్ కుమారస్వామి యాదవ్ నగేష్ అశోక్ యాదవ్ మన్నన్ గ్రామ ప్రజలు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు. బసవరాజ్ స్వామి, ఆసర్ల ప్రశాంత్, గుండెల్లి అశోక్ యాదవ్ ,నూనె కుమారస్వామి ,రంగు అశోక్, మన్నన్ ,బాలయ్య ,నగేష్, రవి, తిరుపతి ,మోహన్, నాగరాజు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



తొలి అడుగు, సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 27 : 14వార్డ్ మాజీ కౌన్సిలర్ కంటేం రాజు ఆధ్వర్యం లో సిద్దిపేట పట్టణ మున్సిపల్ చైర్మన్ మంజుల – రాజనర్స్, మరియు సిద్దిపేట పట్టణ అధ్యక్షులు కొండం సంపత్ రెడ్డి గార్లు 26-12-2 024నాడు మచ్చ వాణి కుంటలో ప్రమధవశాత్తు మరణించిన శ్రీ తేజ కుమార్ 11సం బాలుడు గాలిపటం ఆడుకుంటూ చెరువు కుంటలో పడి మరణించినాడు. ఈ సమాచారాన్ని తెలుసుకుని కుటుంబాన్ని పరామర్శించి వారికీ ఆర్థిక సాయంగా 10000/ (పదివేళ రాప్యాలు రూపాయలు) మరియు కంటేం లక్మి – రాజు గార్లు వారికీ 5000/ (ఐదు వెల రుపాయలు) ఆర్థిక సహాయం చేయడం జరిగింది మరియు వారి కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చినారు, కావున ఈ విషయం ను ప్రభుత్వం దృష్టి కి తీసికేళ్లి తగిన న్యాయం చేస్తానని భరోస ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం లో 13 వ వార్డ్ కౌన్సిలర్ డా : విఠొభ మరియు కౌన్సిలర్ మల్లికార్జున్,జింక సంజీవు,కుంచం శేఖర్ రవి సాగర్ నరేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# సినిమా హీరో బాలకృష్ణ అల్లుడు కడ్తల్ లో సందడి చేశారు :

**– మండల ఎస్సి సెల్ అధ్యక్షుడు పోతుగంటి అశోక్**

తొలిఅడుగు, కల్వకుర్తి, డిసెంబర్ 27 : కడ్తాల్ మండలానికి సినిమా హీరో నందమూరి బాలకృష్ణ చిన్న అల్లుడు నూతనంగా తెలుగుదేశం పార్టీ విశాఖపట్నం ఎంపీగా గెలిచిన వచ్చిన భరత్ మొదటిసరిగా కడ్తాల్ మండలం వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కడ్తాల్ మండల అధ్యక్షులు పోతుగంటి అశోక్ శాలువా తో సత్కరించి శు భకాంక్షలు తెలియజేయడం జరిగింది.



# డోకురి నరేందర్ రెడ్డి మృతదేహానికి పూల మాలవేసి నివాళులర్పించిన వెల్జాల్ కాంగ్రెస్ నాయకులు.

తొలిఅడుగు, కల్వకుర్తి, డిసెంబర్ 27 : రంగా రెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం పడకల్ గ్రామ వాస్తవ్యులు తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకురి ప్రభాకర్ రెడ్డి డోకూరినరేందర్ రెడ్డి ఆనారోగ్యంతో బాధపడుతు బుధవారం ఉదయం మరణించడం జరిగింది శు క్రవారం వెల్జాల్ గ్రామ కాంగ్రెస్ నాయకులు వారి స్వగృహంలో వారి మృతదేహానికి పులమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెర్ల వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఏం అంబాజీ, మాజీ ఉపసర్పంచ్లు అజీజ్ ,బి నర్సింహులు, సీనియర్ నాయకులు ఏ వెంకటరెడ్డి, మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఆరిఫ్,




యువ నాయకులు వి రాజు,కే. చెన్నయ్య , పులిజాల విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశ ఆర్థిక వ్యవస్థను పెంపొందించిన మహోన్నత నేత మన్మోహన్ సింగ్

**– రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల**

తొలిఅడుగు, పాల్వంచ, డిసెంబర్ 27 : భారతదేశ ఆర్థిక వ్యవస్థను పెంపొందించి, ప్రపంచ దేశాల్లో భారత దేశ స్థాయిని మెరుగుపరిచిన మహోన్నత నేత మన్మోహన్ సింగ్ అని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, %ణజమీా% చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. దేశ 14 వ ప్రధాన మంత్రిగా పరిపాలన సాగించి, దేశంలో ఎన్నో అత్యున్నత పదవులు అలంకరించి, ఎన్నో పురస్కారాలు అందుకున్న మన్మోహన్ సింగ్ గురువారం రాత్రి మరణించారు. పాల్వంచలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంతాప సభ నిర్వహించారు. మన్మోహన్ చిత్రపటానికి కొత్వాల తోపాటు కాంగ్రెస్ నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన మృతి పట్ల ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపి, రెండు నిముషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ 10 సంవత్సరాలు ప్రధానిగా, 1990 వ దశకంలో ఆర్థిక మంత్రిగా మన్మోహన్ ఇన్ని ఆర్థిక సంస్కరణలు చేశారన్నారు. 100 రోజులు ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టం, విద్యాహక్కు చట్టం, జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్ వంటి పథకాలతో పేద ప్రజల సంక్షేమానికి కృషి చేశారన్నారు. ప్రధాని పదవి కంటే ముందు దేశ ఆర్థిక మంత్రిగా, ప్రణాళికా సంఘం చైర్మన్ గా, %=దీ×% గవర్నర్ గా విశిష్ట సేవలు అందించారన్నారు. ఆయన సేవలకు గుర్తింపుగా గౌరవ డాక్టరేట్ లతో పాటు పద్మ విభూషణ్ పురస్కారాలు అందుకున్నారన్నారు. మన్మోహన్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని, ఆయన అడుగుజాడల్లో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పేదవారికి సహాయపడాలని కొత్వాల అన్నారు.

ఈ సమావేశంలో మాజీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, %బాణవీ% కోఆర్డినేటర్ బద్ది కిషోర్, లేబర్ సెల్ చైర్మన్ సాదం రామకృష్ణ, యూత్ కాంగ్రెస్ పట్టణ, మండల అధ్యక్షులు పైడిపల్లి మహేష్, మెలిగ మహేష్, కాంగ్రెస్ నాయకులు మహీపతి రామలింగం, %%



వెంకటేశ్వర్లు, కాల్వ భాస్కర్ రావు, అడ్వకేట్ తుమ్మల శివారెడ్డి, కాపర్తి వెంకటాచారి, చింతా నాగరాజు, సందు ప్రభాకర్, కందుకూరి రాము, %బాఖ% చాంద్ పాషా, మాలోత్ కోటి నాయక్, కాపా శ్రీను, %ఎ% మధు, గంధం నర్సింహారావు, జాలే కరుణాకర్ రెడ్డి, పులి సత్యనారాయణ, ఉండేటి శాంతివర్ధన్, ధర్మసోత్ ఉపేంద్ర నాయక్, భాషాబోయిన అశోక్, %బాఖ% బాషా, మస్నా శ్రీనివాస్, బండి నాగరాజు, గుగులోత్ బాలు, భూక్యా రాములు, జర్పుల లింగ్యా నాయక్, కటుకూరి శేఖర్, %బాఖ% అజారుద్దీన్, దేవా, గంగపురి శేఖర్, జక్కుల రాము, నగేష్, మరి వెంకన్న, అజిత్, భగ్య, %దీ% మధు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు దార్శనికుడు మన్మోహన్ సింగ్

**– ఆర్థిక సంస్కరణల సారధి మన్మోహన్ సింగ్**



తొలి అడుగు, సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 27 : నంగునూరు మండల కేంద్రంలో ఆర్థిక సంస్కరణ సారధి, భారత మాజీ ప్రధాని, కాంగ్రెస్ సీనియర్ నేత మన్మోహన్ సింగ్ గారికి ఘన నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం సాదుల పవన్ కుమార్ మాట్లాడుతూ ఆర్థిక స్వేచ్ఛకు చాణిక్యుడు. రెండుసార్లు దేశ ప్రధాని. మచ్చలేని రాజనీతజ్ఞుడు దేశంగొప్ప నాయకుడిని కోల్పోయిందని భావోద్వేగంగా పేర్కొన్నారు. మాజీ ప్రధాని, ఆర్థికవేత్త మరణం దేశానికి తీరని లోటని, భారత దేశ రాజకీయాల్లో తనదైన ముద్రవేశారని పేర్కొన్నారు. మన్మోహన్ సింగ్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సంపూర్ణ మద్దతు ప్రకటించారని అన్నారు. మన్మోహన్ తెచ్చిన కీలక చట్టాల్లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం 2005, స్పెషల్ ఎకనామిక్ జోన్స్ (సెజ్) చట్టం 2005, సమాచార హక్కు చట్టం 2005, జాతీయ దర్యాప్తు సంస్థ చట్టం 2008, విద్య హక్కు చట్టం-2009, భూ సేకరణ చట్టం-2013 వంటి కీలకమైన చట్టాలు కీలకమైన నిర్ణయాలు తీసుకున్నారు. సంస్కరణల పితామహుడుగా దేశంపై చెరగని ముద్ర వేశారని సాదుల పవన్ కుమార్ పేర్కొన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మక సంస్కరణల ఆద్యులలో ఒకరని కొనియాడారు. రిజర్వ్ బ్యాంక్ గవర్నర్‌గా, యూజీసీ ఛైర్మన్‌గా విశిష్ట సేవలందించిన ఆయన ఆర్థిక మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. మన్మోహన్ సింగ్ హయాంలో చేపట్టిన సంస్కరణల వల్ల మన ఆర్థిక వ్యవస్థ కొత్త పుంతలు తొక్కిందనీ, మన్మోహన్ సింగ్ సేవలు చిరస్మరణీయమైనవని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ఎండి ఇమ్రాన్. బడే అశోక్. సదానందం. నీల. రాకేష్,శ్రీధర్, ప్రశాంత్, శివ, ప్రకాష్ సెట్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ ఆర్థికవేత్త మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు

**– సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు మంద పాండు**

తొలి అడుగు, సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 27 : ప్రముఖ ఆర్థిక వేత్త,మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పట్ల సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పాండు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణంతో దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందని అన్నారు. ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడే దేశంలో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ భౌతికంగా దూరమైనా మన్మోహన్ సింగ్ తీసుకువచ్చిన సంస్కరణలు చట్టాల రూపంలో భారతదేశ అభివృద్ధిలో సజీవంగా ఉంటారన్నారు. నాటి ప్రధాని పీవీ నరసింహారావు నేతృత్వంలో ఆర్థిక మంత్రిగా గొప్ప ప్రణాళికలను రచించి, వాటిని అమలుచేసి ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సాధించారని కొనియాడారు.2004 నుండి 2014 వరకు భారత ప్రధానమంత్రిగా ప్రపంచ వేదిక పై భారతదేశాన్ని ఒక మహోన్నత శక్తిగా నిలబెట్టారని. యూపీఏ ప్రభుత్వానికి నాయకత్వం వహించి పదేళ్లపాటు ప్రధానమంత్రిగా వారు దేశంలో అనేక వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు.ప్రధానమంత్రిగా తెలంగాణను ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేసి తెలంగాణ ప్రజల కలను సాకారం చేశారన్నారు. కేవలం భారతదేశమే కాదు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను అర్థం చేసుకున్న గొప్ప మేధావి మన్మోహన్ సింగ్ అన్నారు. అయన పాటించిన శాంతియుత విధానాలు, ప్రగతిశీల దృక్పథం భారతదేశానికే కాదు, ప్రపంచం మొత్తానికి మేలు చేస్తున్నాయన్నారు. ఒక రాజనీతిజ్ఞుడు, పండితుడు, మౌన ముని, మేధావి, ఆర్థికవేత్త, దూరదృష్టి గల నాయకుడు, దేశం గర్వించదగ్గ ఒక గొప్ప వారసుడు డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పూడ్చలేనిదని అన్నారు. మన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పెందుర్తి నియోజకవర్గం లో పెంచిన విద్యుత్ చార్జీల పై వైఎస్ఆర్సీపీ పోరుబాట




తొలి అడుగు పరవాడ డిసెంబర్ 27 : అనకాపల్లి జిల్లా పెందుర్తి నియోజకవర్గం లో మాజీ ముఖ్య మంత్రివర్యులు,వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు పెందుర్తి మాజీ శాసనసభ్యులు అన్నం రెడ్డి అదీప్ రాజ్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం కరెంట్ చార్జీలు పెంపును నిరసన తెలుపుతూ రాంపురం గ్రామం నుండి సీనియర్ నాయకులు ,కార్యకర్తలు తో కలిసి బైక్ ర్యాలీ గా దొగ్గవానిపాలెం లో గల ఏపిఈపిడిసిఎల్ ఎ.డి కార్యాలయం లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బొకం రవి కి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా అదీప్ రాజ్ మాట్లాడుతూ కరెంట్ చార్జీలు పెంపును కూటమి ప్రభుత్వం తక్షణమే ఉపసహరించుకోవాలిని,

ఎస్సీ ఎస్టీ 200 యూనిట్లు ఉచిత విద్యుత్ కొనసాగించాలి. తక్షణమే గృహ విన్యగదరుల పై మోపిన 15,485 .36 కోట్లు చార్జీల బాదుడును వెనక్కి తీసుకోవాలి,సోషల్ మీడియా ద్వారా ప్రశ్నిస్తున్న గొంతులను అణిచివేయాల్ని అక్రమ అరెస్టు లు, కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయకుండా మోస పూరిత మాటలతో విజయం సాధించి ప్రజలును నయవంచన చేస్తున్నారు.

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన పోరాడుతూ ఈ ప్రభుత్వం ని ప్రశ్నిస్తాం అని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర సీఈసీ సభ్యులు పైల శ్రీనివాసరావు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బైలపూడి భగవాన్ జై రాం, మండల పార్టీ అధ్యక్షులు కోన రామారావు, మండల జె.సి.ఎస్ కన్వీనర్ వెన్నెల సన్యాసిరావు, సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, వై.ఎస్.ఆర్.సి.పి ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రోళ్ల శ్రీనివాస్ అక్రమ అరెస్ట్ ను ఖండిస్తున్నాము

**– బి ఆర్ఎస్వి నాయకుడు సుందు పరుశరాములు**




తొలి అడుగు, నంగునూరు, డిసెంబర్ 27 :ఉద్యమ నాయకుడు, మాజీ ఎస్సి ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్ ను అరెస్ట్ చేయడం దుర్మార్గమైన చర్య అని భావిస్తున్నాము. ఎర్రోళ్ల శ్రీనివాస్ ని శుక్రవారం ఉదయం 5 గంటలకు అరెస్టు చేయడాన్ని జిల్లా విద్యార్థి విభాగం తరుపున తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. 14 సంవత్సరాల ఉద్యమ కాలంలో విద్యార్థి నేతగా ఎన్నో ఉద్యమాలు చేసి బిఆర్ఎస్ ప్రభుత్వం లో కమిషన్ చైర్మన్ గా పనిచేసినటువంటి వ్యక్తినే ఈరోజు ఉదయాన్నే ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ఇంట్లోకి పోలీసులు ప్రవేశించి అరెస్టు చేయడం చాలా బాధాకరమన్నారు. కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులు. నిర్బంధాలు. తప్పా ప్రజలకు చేసిందేమీ లేదని ప్రభుత్వాన్ని ప్రతిపక్షంలో ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులు చేయడం తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఎం లేదన్నారు. మీరు ఎన్ని అరెస్టులు చేసిన ఆరు గ్యారంటీలు అమలు చేసే వరకు ప్రజల పక్షాన ప్రభుత్వంపై బీఆర్ఎస్ పార్టీ పోరాటం చేయటం జరుగుతుందన్నారు.

# సమరసత సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మేలుకొలుపులు కార్యక్రమాలు



తొలి అడుగు పరవాడ డిసెంబర్ 27 : సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మేలుకొలుపులు కార్యక్రమాలు పరవాడ మండలం వాడచీపురుపల్లి గ్రామాల్లో శ్రీ సీతారాముల దేవాలయం కేంద్రంగా 12 వ రోజు మేలుకొలుపులు కార్యక్రమం జరిగింది. భగవంతుడిని గ్రామ పురవీధుల్లో ఊరేగిస్తూ, ఇంటింటికి భగవంతుడు వస్తున్నాడు భావనతో అందరూ మేల్కొని తనకు తోచిన విధంగా భగవంతుని ఆరాధిస్తూ భగవంతుని నామముతో గ్రామమంతా పులకిస్తూ ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు ప్రజలందరూ సంతోషంగా ఉండేటట్టుగా భగవంతుడు నామం వల్ల జరుగుతుందని పెద్దలు అంటూ ఉండేవారు. అందుకని దేవాలయ కేంద్రంగా నగర సంకీర్తన చేయాలని ప్రతి ఇంటికి భగవంతుడు వస్తున్నాడు అని భావంతో భక్తి శ్రద్ధలతో కుటుంబం అందరూ కలిసి కరుణా కటాక్ష కలుగుతుంది. దేవాలయ కేంద్రంగా వారం వారం భజన, ప్రతీ నెలలో రెండో శనివారం సత్సంగము, ఏకాదశి కీ నగర సంకీర్తన, పౌర్ణమికి సామూహిక హారతి కార్యక్రమం చేయాలని చెప్పడం జరిగింది. ప్రతీ గ్రాముల నుంచి విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో హైందవ శంఖారావం కార్యక్రమం జనవరి 5వ తేదీ విజయవాడ దగ్గర కేసరపల్లి జరుగు సభకు ఎక్కువ సంఖ్యలో రావాలని నాలుగు లక్షల హిందువులు ఒకచోట కలవడం ఒక అద్భుతమైన సన్నివేశం ఇటువంటి దృశ్యాన్ని చూడడం మహాభాగ్యమని మనందరం కోరుకుందాం కావున ఇటువంటి కార్యక్రమం గురించి అందరితో మాట్లాడి అందరూ కలిసి తన సొంత డబ్బులతో ఈ కార్యక్రమానికి రావాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్దలు గ్రామ పూజారులు కూండ్రపు అప్పలనాయుడు ఆర్ టి సి కూండ్రపు ముత్యాలు నాయుడు, మాతృమూర్తులు, గురువులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పార్మసిటిలో మత్స్యకారులకు ఉపాధి కల్పిస్తామని గత 12 సంవత్సరాలుగా మోసం చేస్తున్న పార్మ కంపెనీల యాజమాన్యం పై రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కి ఫిర్యాదు చేసిన ముత్యాలమ్మపాలెం సర్పంచ్ : చింతకాయల

తొలి అడుగు పరవాడ డిసెంబర్ 27 : అనకాపల్లి జిల్లా పరవాడ మండలం ముత్యాలమ్మపాలెం పంచాయతీ లో సుమారుగా 12 వేల మంది మత్స్యకారులు నివసిస్తున్నారు. ఇచ్చిన ఫిర్యాదు పత్రం లో రాస్తూ గత కొన్ని దశాబ్దాలుగా సముద్రంపై వేటకు వెళుతూ చేపలు పట్టి వాటిని అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నాము. ఫార్మా పరిశ్రమలు రాకముందు మా బ్రతుకులు మూడు పువ్వులు ఆరు కాయలుగా ఉండేవి. జవహర్లాల్ నెహ్రూ ఫార్మాసిటీ స్థాపించిన తర్వాత మత్స్య సంపద క్రమేపి తగ్గిపోతూ మేము ఉపాధి కోల్పోయే పరిస్థితి దాపురించింది. ఉప్పుటేరును అసరాగా చేసుకొని చేపలను పెంచుకుంటూ జీవనం సాగిద్దాం అనుకుంటే ఫార్మా పరిశ్రమల నుండి వెలువడే వ్యర్థ రసాయనాలు నేరుగా సముద్రంలోకి రావడంతో తరచూ చేపలు మృత్యువాత పడుతున్నాయి. ఇటీవల ఉప్పుటేరులో ఫార్మా రసాయనాలు కలవడంతో వేలాది చేపలు చనిపోయి ఒడ్డుకు కొట్టుకొచ్చిన విషయం తెలిసిందే. ఫార్మాసిటీ రాకముందు రాంకీ సంస్థ శుద్ధిచేసిన ఫార్మా ద్రవ రసాయన వ్యర్థాలను సముద్రంలో కలపడానికి పైపు లైను వేయించింది. ఆ సందర్భంలో ఉపాధి కోల్పోయిన మత్స్యకారులకు ఉపాధి కల్పిస్తామని హామీ కూడా ఇచ్చింది. ఇంతవరకు ఆ హామీ నెరవేర్చక పోగా ఫార్మా ద్రవ రసాయనాలను శుద్ధి చేసే నిర్వాహణ భాధ్యతలను సక్రమంగా నిర్వహించకపోవడంతో నేరుగా విష రసాయనాలు సముద్రంలోకి కలవడంతో మత్స్య సంపద నశించిపోతుంది. ఫార్మా పైపు లైనును ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయకపోవడంతో ఒక్కోసారి పైపు లైను లీకై రసాయన వ్యర్థాలు భూమిలో, ఉప్పుటేరులో కలుస్తూ భూగర్భ జలాలు కలుషితమౌతున్నాయి. సముద్రంలో కూడా శుద్ధి చేసిన రసాయనాలను కాకుండా శుద్ధి చేయని రసాయనాలను వదిలిపెడుతుండడంతో సముద్ర జలాలు కూడా కలుషితం అవుతున్నాయి. ఫలితంగా మత్స్యకార రైతులు జీవనోపాధి కోల్పోవడానికి కారణభూతం అవుతున్నాయి. ఫార్మాసిటీలో మత్స్యకారులకు ఉపాధి కల్పించాలని 2012వ సంవత్సరంలో మత్స్యకారులు ఆమరణ నిరాహార దీక్ష చేయడంతో అప్పటి జిల్లా కలెక్టరు వారు స్పందించి రాంకీ యాజమాన్యంతో మాట్లాడి పార్మసిటి లో 500మంది ముత్యాలమ్మపాలెం మత్స్యకారులకు శాశ్వత ఉద్యోగాలు కల్పించడానికి లిఖితపూర్వక అగ్రిమెంటు ఇచ్చియున్నారు. నేటికి 12 సంవత్సరాలు కాలం గడిచిపోయిన మాకు రావలసిన ఉద్యోగాలు లేదా తగు ప్యాకేజీ లభించలేదు. మాయందు దయుంచి రసాయన జలాలను నేరుగా సముద్రంలోకి పంపి మత్స్యసంపద మృత్యువాత పడటానికి కారణభూతమవుతున్న రాంకీ సంస్థ పైన, ఫార్మా కంపెనీల పైన విచారణ జరిపి క్రిమినల్ చర్యలు తీసుకొని మత్స్యకారులకు రావలసిన ఉద్యోగాలు మరియు ప్యాకేజీ ఇప్పించి మాకు తగు న్యాయం చేయగలరని ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ కి ముత్యాలమ్మపాలెం సర్పంచ్ చింతకాయల సూజాత ముత్యాలు పిర్యాదు చేశారు . ఎన్డిఏ ప్రభుత్వం ఎర్పడిన తరువాత గత నేలలో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు పరవాడ పర్యటన వచ్చిన సందర్భంగా పార్మసిటి ఉపాధి పై వినతిపత్రం ఇచ్చి యున్నారు ,హైకోర్టు కూడా మత్స్యకారులకి ఉపాధి ఇవ్వమని చెప్పింది. స్థానిక ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు చెప్పిన పార్మసిటి యాజమాన్యం మత్స్యకారులుకి ఉపాధి ఇవ్వలేదు.కాబట్టి రాబోయే రోజుల్లో మత్స్యకారులు అంతా మరో ఉద్యమానికి సిద్ధమవుతావని పార్మసిటి ముట్టడి చేయడానికి సిద్ధంగా వున్నాం అని ముత్యాలమ్మపాలెం గ్రామ పంచాయతీ సర్పంచ్ చింతకాయల సూజాత ముత్యాలు తెలియజేశారు.




# అక్రమ మద్యం స్వాధీనం, ఇద్దరు అరెస్ట్



జీలుగుమిల్లి–తొలి అడుగు : మండల కేంద్రం జీలుగుమిల్లిలో సుంకం చెల్లించని తెలంగాణ రాష్ట్రానికి చెందిన 150 మద్యం సీసాలను, ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు జంగారెడ్డిగూడెం ఎక్సైజ్ సి ఐ శ్రీనుబాబు శుక్రవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ప్రకారం జంగారెడ్డిగూడెం మండలం ఏ పోలవరం గ్రామానికి చెందిన వేముల నరసింహారావు మీద కేసు నమోదు చేసినమని తెలిపారు. అదేవిధంగా మండలంలోని దర్భగూడెం గ్రామంలో సుంకం చెల్లించని తెలంగాణ రాష్ట్రానికి చెందిన 100 మద్యం సీసాలను స్వాధీన పరుచుకొని జక్కుల రవి మీద కేసు నమోదు చేసినట్లు తెలిపారు. జంగారెడ్డిగూడెం ,జీలుగుమిల్లి, కుక్కునూరు, వేలేరుపాడు మండలాలలో అక్రమ మద్యం నిల్వలు, అమ్మకాలు ఉన్నా, బెల్లపు ఊటలు, సారా తయారీ కేంద్రాలు, సారాయి అమ్మకాలు జరుగుతున్న సమాచా సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ దాడులలో ఎస్ఐలు జి వెంకటలక్ష్మి, ఎస్ఎన్ఎస్ సుబ్రమణ్యం సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలపై వైయస్సార్ పోరుబాట



తొలి అడుగు, జంగారెడ్డిగూడెం డిసెంబర్ 27 : కోటమీ ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్ర ప్రజలపై విద్యుత్ భారాన్ని మోపిన కారణంగా సుమారు 15 వేల 485 వేల కోట్ల రూపాయలు ఆంధ్ర రాష్ట్ర ప్రజలపై కరెంట్ బిల్లులు చార్జీలు పెంచడం కారణంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెట్టి గురునాథ్ రావు గారి ఆధ్వర్యంలో జంగారెడ్డిగూడెంలో పట్టణ మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సంయుక్తంగా నిర్వహించిన ర్యాలీ కార్యక్రమాన్ని జంగారెడ్డిగూడెం పాత బస్టాండ్ వద్ద నుండి గంగానమ్మ గుడి కొత్త బస్టాండ్ జీవో మాల్ పక్క రోడ్డు నుండి కరెంట్ ఆఫీస్ వద్దకు పాదయాత్రగా చేరుకొని కూటమి ప్రభుత్వం పెంచిన విద్యుత్ షాజీలు తగ్గించాలని నిరసన తెలియజేస్తూ, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ ఏడీ గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి జంగారెడ్డిగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ బత్తిన నాగలక్ష్మి పట్టణ మండల కమిటీ అధ్యక్షులు చిటికెల అచ్యుతరామయ్య, రామిశెట్టి హరిబాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు, ఎంపీపీ కొదమజ్యోతి, జడ్పిటిసి పల్నాటి బాబ్జి, వైసిపి నాయకులు బి వి ఆర్ చౌదరి, మేడవరపు విద్యాసాగర్, వైస్ ఎంపీపీ నారాయణల బుచ్చిబాబు జంగారెడ్డిగూడెం మండలం ఎంపీటీసీలు సర్పంచులు కో ఆప్షన్ సభ్యులు పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు అభిమానులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణం పరిశీలన



జీలుగుమిల్లి–తొలి అడుగు : మండల కేంద్రం జీలుగుమిల్లిలో నూతనంగా నిర్మిస్తున్న సిసి రహదారిని మండల పరిషత్ అధ్యక్షురాలు కోర్సా పోచమ్మ పరిశీలించారు. శుక్రవారం గ్రామంలో కొప్పుల వారి బజారులో ఉపాధి హామీ నిధులతో రూ.3.20 లక్షలతో నిర్మితమవుతున్న సీసీ రహదారి పనులను జనసేన మండల అధ్యక్షులు కొప్పుల రాము, గ్రామ మాజీ వైస్ సర్పంచ్ కొప్పుల సత్యనారాయణతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ కస్తూరి తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు వేగవంతంగా పూర్తి చెయ్యండి : గండి బాబ్జి

తొలి అడుగు పరవాడ డిసెంబర్ 27 : పరవాడ మండలం లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు వేగవంతంగా విజయవంతం పూర్తి చెయ్యాలని ఆంధ్రప్రదేశ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ కార్పొరేషన్ చైర్మన్,పెందుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ మరియు విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి పిలుపునిచ్చారు. పరవాడ మండలంలో కార్యకర్తలను నాయకులను ఉద్దేశించి మాట్లాడారు. పరవాడ మండల తెలుగుదేశం పార్టీ కార్యలయం పర్యవేక్షణ లో భాగంగా విచ్చేసారు. ఈ కార్యక్రమంలో పైల జగన్నాధరావు (మాజీ జడ్పీటీసీ), మాసవరపు అప్పల నాయుడు(మాజీ ఎంపీపీ) , వియ్యపు చిన్నా (మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు), కన్నూరు వెంకట రమణ ( సర్పంచ్), గొర్లి కనకారావు (మాజీ సర్పంచ్),ఇందల కొండల రావు, ఓమ్మి వెంకటరావు (ఎంపీటీసీ),సూరాడ బంగారాజు(ఎంపిటిసి), సారిపల్లి జోగి నాయుడు (మాజీ ఎంపీటీసీ), బొడ్డపల్లి అప్పారావు(మాజీ సర్పంచ్), రాయవరపు దేవుడు (మాజీ సర్పంచ్), యాసరపు కనకారావు (మాజీ ఎంపీటీసీ) వ్రీ వసంత రావు (ఉప సర్పంచ్), పైలా రామ చంద్రరావు, మచ్చా శివకుమార్( వార్డ్ అద్యక్షులు), పైల చిన్నక్క నాయుడు ( తెలుగు యువత అద్యక్షులు), గంటల పైడిరాజు (మాజీ ఎంపీటీసీ) లాల%శీ%



ఈశ్వరరావు( మాజీ ఎంపీటీసీ), కె.ఆర్.కె రాజు ,జాజులు చిన్నారావు, ఆర్సి అప్పారావు, కరణం అప్పారావు, బండారు ముసిలినాయుడు ,ఎం.ఎం నాయుడు, బలి రెడ్డి అప్పారావు, ఓమ్మి అప్పారావు , బైలపూడి రాజు, మొల్లి గంగాధర్ ,చుక్కా వెంకటరావు, పైల మహేశ్, కారుకొండ పూర్ణ, గొర్లి సామినాయుడు, గొర్లి రామారావు, షేక్ మదీనా, పైలా ముత్యాల నాయుడు,మొల్లి బాలాజీ, మరియు కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# యువతిపై లైంగిక వేధింపులు.. బుల్లితెర నటుడు అరెస్ట్



తొలిఅడుగు, సినిమా :యువతిపై లైంగిక వేధింపుల కేసులో కన్నడ బుల్లితెర నటుడు చరిత్ బాలప్ప అరెస్ట్ అయ్యాడు. చరిత్ తనను ప్రేమిస్తున్నానని అబద్ధం చెప్పి బలవంతంగా లైంగిక దాడికి పాల్పడ్డాడని ఓ యువతి ఫిర్యాదు చేయడంతో అతడిని బెంగళూరుకు చెందిన రాజరాజేశ్వరి నగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. గత ఏడాది చరిత్‌తో పరిచయం ఏర్పడిందని.. అయితే ప్రేమ నెపంతో తనతో శారీరక సంబంధం పెట్టుకున్నాడు.. ఆ తర్వాత డబ్బులు ఇవ్వాలంటూ చిత్రహింసలు పెట్టేవాడు. అందుకు అంగీకరించకపోవడంతో తన ప్రైవేట్ ఫోటోలు, వీడియోలు లీక్ చేస్తామని బెదిరించినట్లు యువతి ఫిర్యాదులో పేర్కొంది. అయితే ఈ ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు శుక్రవారం అతడిని అదుపులోకి తీసుకున్నారు.

# షాకింగ్ న్యూస్.. సినిమాలకి గుడ్ బై చెప్పనున్న స్టార్ హీరోయిన్



తొలిఅడుగు, సినిమా :మహానటి 'కీర్తి సురేష్' కొన్ని రోజులుగా వార్తల్లో తెగ ట్రెండ్ అవుతోంది. తన చిరకాల మిత్రుడు ఆంథోని తటిల్‌తో వివాహం, బాలీవుడ్ డెబ్యూ 'బేబీ జాన్' మూవీ రిలీజ్, మూవీ ప్రమోషన్స్ లో ఆమె వస్త్రధారణ ఇవన్నీ ఆమె వార్తల్లో నిలవడానికి మూలకారణం అయ్యాయి. అయితే తాజాగా కీర్తి మరో సంచలన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. దీంతో మహానటి ఫ్యాన్స్ తెగ ఫీల్ అయిపోతున్నారు. ఇంతకీ ఆ వార్త ఏంటంటే.. సినిమా థియేటర్లు. కీర్తి సురేష్ మూవీ 'బేబిజాన్' డిసెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. వరుణ్ ధావన్ హీరోగా నటించారు. అయితే ఈ సినిమా కీర్తికి డ్రీమ్ డెబ్యూ కాలేకపోయింది. ఈ సినిమాకి నార్త్ లో డిజాస్టర్ టాక్ వినిపిస్తోంది. ప్రస్తుతం కీర్తి చేతిలో మరో రెండు ప్రాజెక్టులు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే కీర్తి సెట్స్ పై ఉన్న సినిమాలు తప్ప కొత్త సినిమాలు యాక్సెప్ట్ చేయడం లేదట. కొంత కాలం సినిమాలకు బ్రేక్ ఇచ్చి సంసార జీవితానికే పరిమితమవాలని ఆమె భావిస్తోందట. దీంతో కీర్తి ఫ్యాన్స్ నిరాశ చెందుతున్నారు. ఇక 'బేబీ జాన్' విషయానికొస్తే.. వరుణ్ ధావన్, కీర్తి సురేశ్ జంటగా నటించారు. బాలీవుడ్ డైరెక్టర్ కాలీస్ దీన్ని తెరకెక్కించాడు. వామికా గబ్బీ, జాకీ‌ష్రాఫ్ కీలక పాత్రల్లో నటించారు. కోలీవుడ్‌లో విజయాన్ని అందుకున్న 'తెరీ' చిత్రానికి రీమేక్‌గా ఈ సినిమా తెరకెక్కగా, 'తెరీ' డైరెక్టర్ 'అట్లీ' బాలీవుడ్ వెర్షన్ కి రచయితగా, నిర్మాతగా వ్యవహరించారు.

# రొమాంటిక్ కామెడీ



తొలిఅడుగు, సినిమా :సుహాస్, మాళవిక మనోజ్ జంటగా నటిస్తున్న చిత్రం 'ఓ భామా అయ్యో రామ'. అలీ, బబ్లు పృథ్వీరాజ్, ప్రభాస్ శ్రీను, అనిత హస్సనందిని కీలక పాత్రలు పోషిస్తున్నారు. రామ్ గోదాల దర్శకత్వంలో హరీశ్ నల్ల నిర్మిస్తున్నారు. తాజాగా, ఈ సినిమా నుంచి గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఇందులో లీడ్ పెయిర్ సుహాస్, మాళవిక మనోజ్ మధ్యనున్న కెమిస్ట్రీ, విజువల్స్, సంభాషణలు ఆకట్టుకున్నాయి. రొమాంటిక్ కామెడీగా తెరకెక్కుతున్న ఈ చిత్రం త్వరలోనే విడుదల కానుంది. ఈ చిత్రానికి ఎడిటర్: భవిన్ ఎమ్.షా, సినిమాటోగ్రాఫర్: ఎస్.మణికందన్, సంగీతం: రథన్.

# ఊహించిన దానికంటే స్పందన బాగుంది

తొలిఅడుగు, సినిమా :వెన్నెల కిశోర్, అనన్య నాగళ్ల, రవితేజ మహాదాస్యం ప్రధానపాత్రధారులుగా రూపొందిన చిత్రం 'శ్రీకాకుళం షర్లాక్ హోమ్స్'. రైటర్ మోహన్ దర్శకుడు. వెన్నపూస రమణారెడ్డి నిర్మాత. ఈ నెల 25న సినిమా విడుదలైంది. ఈ సినిమా సక్సెస్‌మీట్‌ను హైదరాబాద్‌లో నిర్వహించారు. అనన్య నాగళ్ల మాట్లాడుతూ 'ఇప్పటివరకూ నేను చేసిన సినిమాలన్నీ ఒకెత్తు. ఈ సినిమా ఒకెత్తు. కొత్త ప్రయత్నం చేస్తే తెలుగు ప్రేక్షకులు ఆదరిస్తారని ఈ సినిమాతో రుజువైంది. చూసిన ఆడియన్స్ సీట్ ఎడ్జ్ థ్రిల్లర్ అంటున్నారు.' అని అన్నారు. ఇందులో వినోదమే కాకుండా థ్రిల్లింగ్ ఫ్యాక్టర్ కూడా ఉందని, అందుకే ఆడియన్స్‌కి నచ్చిందని సినిమాను విడుదల చేసిన వంశీ నందిపాటి తెలిపారు. ఊహించిన దానికంటే మంచి స్పందన వస్తున్నదని నిర్మాత వెన్నపూస రమణారెడ్డి పేర్కొన్నారు.




# డెడికేషన్‌కి ఫిదా అవ్వాల్సిందే




తొలిఅడుగు, సినిమా :బాలకృష్ణ 'డాకు మహారాజ్' సంక్రాంతి కానుకగా జనవరి 12న విడుదల కానున్న విషయం తెలిసిందే. ఇటీవల ఈ సినిమాలోని బాలయ్య పెర్‌ఫార్మెన్స్ గురించి దర్శకుడు కె.ఎస్.రవీంద్ర(బాబీ) ఆసక్తికరంగా మాట్లాడారు. 'నాకెరీర్‌లో ఇప్పటివరకూ అలాంటి నటుడ్ని చూడలేదు. 'డూప్' అనే పేరెత్తితే ఆయనకు పూనకం వస్తుంది. 60ప్లస్ ఏజ్‌లో కూడా డూప్ లేకుండా నటించడానికే బాలయ్య ఇష్టపడతారు. ఆయన డెడికేషన్‌కి ఎవరైనా ఫిదా అయిపోవాల్సిందే.' అన్నారు. ఇంకా చెబుతూ 'ఇందులో కథానుగుణంగా కొన్ని ఎమోషనల్ సీన్స్ ఉన్నాయి. ఆ సన్నివేశాల్లో బాలయ్య నటన అద్భుతం. నిజంగా ఇలాంటి యాక్టర్ చాలా అరుదుగా ఉంటారు. దర్శకుడిగా నాకు పూర్తి సంతృప్తినిచ్చిన సినిమా 'డాకు మహారాజ్'' అని తెలిపారు డైరెక్టర్ కేఎస్ రవీంద్ర. బాలయ్య బ్లాక్‌బస్టర్స్ సమరసింహారెడ్డి, నరసింహనాయుడు, అఖండ సినిమాలను మించి ఈ సినిమా ఉంటుందని నిర్మాత సూర్యదేవర నాగవంశీ ఇటీవల మీడియా ముఖంగా చెప్పిన విషయం తెలిసిందే. మొత్తంగా దర్శక, నిర్మాతలు ఈ సినిమాపై వ్యక్తపరుస్తున్న అభిప్రాయాలు సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాయి. మరి ఫలితం ఎలా ఉంటుందో చూడాలి.

# ఏడారిలో అన్వేషణ



తొలిఅడుగు, సినిమా :తమిళ అగ్ర నటుడు అజిత్ నటిస్తున్న తాజా చిత్రం 'విడాముయర్చి'. మగిల్ తిరుమేని దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని లైకా ప్రొడక్షన్స్ సంస్థ నిర్మిస్తున్నది. సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకురానుంది. శుక్రవారం ఈ సినిమా నుంచి 'సవదీక..' అనే ఫాస్ట్‌బీట్ పాటను విడుదల చేశారు. అనిరుధ్ రవిచందర్ స్వరాల్ని అందించారు. భయంకరమైన ఏడారిలో తప్పిపోయిన తన భార్య కోసం కథానాయకుడు చేసే అన్వేషణ, ఈ క్రమంలో గ్యాంగ్‌స్టర్స్ నుంచి అతనికి ఎదురయ్యే ప్రతిఘటన నేపథ్యంలో యాక్షన్ థ్రిల్లర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. అజిత్ పాత్ర కొత్త పంథాలో ఉంటుందని, పోరాట ఘట్టాలు రోమాంచితంగా సాగుతాయని చిత్రబృందం పేర్కొంది. ఈ సినిమాలో త్రిష, అర్జున్, రెజీనా, నిఖిల్ నాయర్ తదితరులు ప్రధాన పాత్రల్ని పోషించారు. తమిళ, తెలుగు భాషల్లో భారీ స్థాయిలో విడుదల కానుంది.

# భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ కు ఘన నివాళి

– వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జెట్టి గురునాథరావు



తొలి అడుగు, జంగారెడ్డిగూడెం డిసెంబర్ 27 : భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ అకాల మరణానికి చింతిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జట్టు గురునాథరావు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం ఆయనమాట్లాడుతూ డాక్టర్ మన్మోహన్ సింగ్ భారత ప్రధానిగా ఈ దేశానికి విశేషాలు అందించారని ఆయనను కొనియాడారు ఆయన పాలనలో అనేకమైన సంస్కరణలు, ముఖ్యంగా ఉపాధి హామీ పథకం, ఆర్టిఐ వి ఎస్ న్యూక్లియర్ డీల్, విద్యా హక్కు చట్టం జాతి ఆహార భద్రత, నేషనల్ హెల్త్ మిషన్, ఇంకా అనేకమైన సంస్థలను తీసుకొచ్చారని 33 సంవత్సరాలు పార్లమెంటరీ ఎనగా, దేశానికి సేవలు అందించారు. నెహ్రూ, ఇంద్ర,, మోడీ, తర్వాత ఎక్కువ కాలం ఈ దేశాన్ని పరిపాలించిన వ్యక్తిగా చరిత్రకు ఎక్కారని, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ గా పని చేశారని, దేశ ఆర్థిక మంత్రిగా దేశాన్ని అత్యంత స్థాయికి చెప్పండి మహోన్నతమైన వ్యక్తిత్వం కలిగిన మన్మోహన్ సింగ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బత్తిన నాగలక్ష్మి, పల్నాటి బాబ్జి, బివిఆర్ వామిశెట్టి హరిబాబు చిటికెల అచ్యుతరామయ్య ముప్పిడి శ్రీనివాసరావు జెట్టి ఆదిత్య కుక్కల ధర్మరాజు ఓరుగంటి నాగేంద్ర సర్పంచులు కార్యకర్తలు మొదలవారి పాల్గొన్నారు.

# ప్రో కబడ్డీ లీగ్



తొలిఅడుగు,పూణె : ప్రో కబడ్డీ లీగ్ 11వ సీజన్‌లో హర్యానా స్టీలర్స్, పాట్నా పైరేట్స్ అమీతుమీ తేల్చుకోనున్నాయి. శుక్రవారం పూణెలోని శ్రీ శివ్ ఛత్రపతి స్పోర్ట్స్ కాంప్లెక్స్ వేదికగా జరిగిన సెమీఫైనల్స్ మ్యాచ్‌లలో హర్యానా, పాట్నా తమ ప్రత్యర్థులను మట్టికరిపించి ఫైనల్‌కు చేరాయి. ఈ టోర్నీ ఆసాంతం రాణిస్తూ టేబుల్ టాపర్‌గా ఉన్న హర్యానా.. తొలి సెమీస్‌లో 28-25తో యూపీ యోధాస్‌ను ఓడించింది. హర్యానా నుంచి శివమ్ (7 పాయింట్లు), వినయ్ (6), రాహుల్ (5) రాణించారు. యూపీ యోధాస్ రైడర్ గగన్ గౌడ 10 పాయింట్లతో పోరాడినా ఆ జట్టుకు ఓటమి తప్పలేదు. ఇక రెండో సెమీస్‌లో పాట్నా 32-28తో దబాంగ్ ఢిల్లీని చిత్తు చేసింది ఆద్యంతం ఆసక్తికరంగా సాగిన ఈ పోరులో గెలుపు కోసం ఇరు జట్లూ చెమటోడ్చాయి. పాట్నా రైడర్ దేవాంక్ (8), అయాన్ (8) ఆ జట్టు విజయంలో కీలకపాత్ర పోషించారు. ఢిల్లీ కెప్టెన్ అషు మాలిక్ (9) పోరాటం వృథా అయింది. హర్యానా, పాట్నా మధ్య ఆదివారం ఫైనల్ పోరు జరుగనుంది.

# జింబాబ్వే రికార్డు స్కోరు



తొలిఅడుగు, బులవాయో : టెస్టులలో జింబాబ్వే రికార్డు స్కోరు సాధించింది. అఫ్గానిస్థాన్‌తో బులవాయోలో జరుగుతున్న తొలి టెస్టు మొదటి ఇన్నింగ్స్‌లో ఆ జట్టు 586 పరుగులు చేసింది. టెస్టులలో జింబాబ్వేకు ఇదే అత్యుత్తమ స్కోరు (అంతకుముందు వెస్టిండీస్‌తో 563/9). జింబాబ్వే బ్యాటర్లలో సీన్ విలియమ్స్ (154), బ్రియాన్ బెన్నెట్ (110), కెప్టెన్ క్రెయిగ్ ఎర్విన్ (104) శతకాలతో మెరవగా బెన్ కరన్ (68) రాణించాడు. అనంతరం బ్యాటింగ్‌కు వచ్చిన అఫ్గాన్.. 30 ఓవర్లలో 95/2 పరుగులు చేసింది.

# లక్ష్యసేన్ జోరు



తొలిఅడుగు, షెంజెన్ (చైనా) : భారత యువ షట్లర్ లక్ష్యసేన్ ఆరంభ కింగ్ కప్ ఇంటర్నేషనల్ బ్యాడ్మింటన్ ఓపెన్ టోర్నీలో సెమీస్‌కు దూసుకెళ్లాడు. శుక్రవారం జరిగిన పురుషుల సింగిల్స్ క్వార్టర్స్‌లో లక్ష్యసేన్.. 10-21, 21-13, 21-13తో అంగుస్ ఎన్‌జీ కా లంగ్ (చైనా)ను ఓడించాడు.

# సెమీస్ బెర్తులు ఖరారు



హైదరాబాద్, తొలిఅడుగు, : సంతోష్ ట్రోఫీలో సెమీస్ బెర్తులు ఖరారయ్యాయి. క్వార్టర్ ఫైనల్‌లో కేరళ.. 1-0తో జమ్మూ కాశ్మీర్‌ను ఓడించింది. మరో క్వార్టర్స్‌లో సర్వీసెస్..2-1తో మేఘాలయాపై గెలిచింది. సెమీస్‌లో బెంగాల్.. సర్వీసెస్‌తో, కేరళ, మణిపూర్‌తో తలపడనున్నాయి.

# నిలబడి తడబడ్డ భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 164/5

తొలిఅడుగు, మెల్‌బోర్న్ : భారత్, ఆస్ట్రేలియా మధ్య మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్ (ఎంసీజీ)లో జరుగుతున్న బాక్సింగ్ డే టెస్టులో రెండో రోజూ ఆతిథ్య జట్టుదే పైచేయి. స్టీవ్ స్మిత్ (197 బంతుల్లో 140, 13 ఫోర్లు, 3 సిక్సర్లు) భారీ శతకానికి తోడు కెప్టెన్ పాట్ కమిన్స్ (49) మెరుపులతో తొలి ఇన్నింగ్స్‌లో కంగారూలు 474 పరుగుల భారీ స్కోరు సాధించారు. అనంతరం బ్యాటింగ్‌కు వచ్చిన భారత్ రెండో రోజు ఆట ముగిసే సమయానికి 46 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 164 పరుగులు చేసింది. యశస్వీ జైస్వాల్ (118 బంతుల్లో 82, 11 ఫోర్లు, 1 సిక్స్), విరాట్ కోహ్లీ (86 బంతుల్లో 36, 4 ఫోర్లు) రెండో వికెట్‌కు శతక భాగస్వామ్యంతో కుదురుకున్నట్టే కనిపించినా చివర్లో అనవసర తప్పిదాలతో వికెట్లు చేజార్చుకోవడంతో భారత్ మళ్లీ కష్టాల్లో పడింది. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ ఇంకా 310 పరుగులు వెనుకబడి ఉంది. రిషభ్ పంత్ (6 నాటౌట్), రవీంద్ర జడేజా (4 నాటౌట్) క్రీజులో ఉండగా నితీశ్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్ మాత్రమే బ్యాటింగ్ చేయగల సమర్థులు. ఈ నేపథ్యంలో రోహిత్ సేన ఏ మేరకు ఆసీస్ ఆధిక్యాన్ని తగ్గిస్తుందనేది ఆసక్తికరం.

**నిలబడ్డా.. తడబడ్డారు!**

రెండో రోజు లంచ్ తర్వాత కొద్దిసేపటికే ఆసీస్‌ను ఆలౌట్ చేసిన భారత్.. తొలి ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌కు వచ్చీ రాగానే షాక్ తగిలింది. గత రెండు మ్యాచ్‌లలో మిడిలార్డర్‌లో వచ్చి విఫలమైన సారథి రోహిత్ శర్మ (3).. మెల్‌బోర్న్‌లో ఓపెనింగ్ చేసినా అతడి బ్యాటింగ్‌లో మార్పు రాలేదు. కమిన్స్ వేసిన రెండో ఓవర్లో ఆఖరి బంతిని పుల్‌షాట్ ఆడబోయిన హిట్‌మ్యాన్ మిడాన్ వద్ద బొలాండ్‌కు క్యాచ్ ఇచ్చాడు. కానీ వన్‌డౌన్‌లో వచ్చిన కేఎల్ రాహుల్ (42 బంతుల్లో 24, 3 ఫోర్లు).. జైస్వాల్‌తో కలిసి ఆసీస్ బౌలర్లను అడ్డుకున్నాడు. క్రీజులో కుదురుకుంటున్న రాహుల్.. సరిగ్గా టీ విరామానికి ముందు కమిన్స్ వేసిన 15వ ఓవర్లో ఆఖరి బంతికి క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. ఈ క్రమంలో క్రీజులోకి వచ్చిన కోహ్లీకి జతకలిసిన జైస్వాల్.. ఆసీస్ పేస్ త్రయాన్ని సమర్థవంతంగా ఎదుర్కొన్నాడు. కోహ్లీ కూడా ఆరంభంలో ఆఫ్‌స్టంప్ ఆవల పడ్డ బంతులను వెంటాడటం మానుకుని డిఫెన్స్‌కు ప్రాధాన్యమిచ్చాడు. ఆసీస్ బౌలర్లు పదే పదే అటువైపుగా బంతులేసినా ఏకాగ్రత కోల్పోలేదు. స్టార్క్ వేసిన 29వ ఓవర్లో 4, 3తో 81 బంతుల్లో జైస్వాల్ అర్ధసెంచరీ పూర్తయింది. క్రమంగా క్రీజులో పాతుకుపోయిన కోహ్లీ కూడా స్ట్రైక్ రొటేట్ చేస్తూ ఇన్నింగ్స్‌ను నిర్మించాడు. రెండో వికెట్‌కు శతక భాగస్వామ్యం (102) పూర్తిచేసుకుని సాఫీగా సాగుతున్న ఈ జోడీ సమన్వయ లోపంతో వికెట్లను కోల్పోయింది. చివరి సెషన్‌లో మరో అరగంట అయితే ఆట ముగుస్తుందనగా బొలాండ్ 41వ ఓవర్లో చివరి బంతికి జైస్వాల్ రనౌట్ అయ్యాడు. అతడే వేసిన మరుసటి ఓవర్లో కోహ్లీ.. మళ్లీ ఆఫ్‌స్టంప్ ఆవల బంతిని ఆడబోయి కీపర్ కేరీకి క్యాచ్ ఇచ్చాడు. ఆకాశ్ దీప్ డకౌట్ అయ్యాడు.

**స్మిత్ సూపర్ సెంచరీ**

అంతకుముందు ఓవర్ నైట్ స్కోరు 311/6తో రెండో రోజు ఆట ఆరంభించిన ఆస్ట్రేలియా.. తొలి రోజు దూకుడునే కొనసాగించింది. 68 పరుగుల వ్యక్తిగత స్కోరుతో ఆడిన స్మిత్.. కమిన్స్ అండగా రెచ్చిపోయాడు. బుమ్రా బౌలింగ్‌లో భారీ సిక్సర్‌తో 90లలోకి వచ్చిన అతడు.. నితీశ్ రెడ్డి ఓవర్లో ఫోర్ కొట్టి తన టెస్టు కెరీర్‌లో 34వ శతకాన్ని పూర్తిచేశాడు. మెల్‌బోర్న్‌లో అతడికి ఇది ఐదో టెస్టు శతకం. సెంచరీ తర్వాత స్మిత్.. టీ20 మోడ్‌లోకి మారాడు. అర్ధ సెంచరీకి ఒక్క పరుగు దూరంలో కమిన్స్ నిష్క్రమించినా స్మిత్ జోరు తగ్గలేదు. తొలి సెషన్‌లో ఆసీస్ 27 ఓవర్లలోనే 5.29 సగటుతో 143 పరుగులు రాబట్టింది. అయితే లంచ్ తర్వాత మొదటి ఓవర్లోనే జడేజా.. మిచెల్ స్టార్క్ (15)ను ఔట్ చేశాడు. ఆకాశ్ దీప్ బౌలింగ్‌లో ముందుకొచ్చి ఆడబోయిన స్మిత్.. దురదృష్టవశాత్తూ బౌల్డ్ అయ్యాడు.

**సంక్షిప్త స్కోర్లు**

ఆస్ట్రేలియా: 474 ఆలౌట్ (స్మిత్ 140, లబూషేన్ 72, బుమ్రా 4/99, జడేజా 3/78)బీ 46 ఓవర్లలో 164/5 (జైస్వాల్ 82, కోహ్లీ 36, బొలాండ్ 2/24, కమిన్స్ 2/57)